

28న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 28న నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా 47వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర తెలిపారు. బుధవారం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లోని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో ఈ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై విద్యార్థులను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తుందని ఈ నేపథ్యం లోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈనెల నవంబర్ 28వ తేదీన నెల్లూరులోని అన్నమయ్య సర్కిల్ లో ఉన్నటువంటి యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు ఎస్ఎఫ్ఐ 47 వ జిల్లా మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. విజయవంతం చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి విక్రమ్ నెల్లూరు కార్పొరేషన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు షేక్. అక్రమ్ , జి.విష్ణు ,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యగ్నేష్ నాయకులు పవన్, ఆహిల్ ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ 'సండే' మార్కెట్..!

రాష్ట్ర ప్రభుత్వం వన్ ఫ్యామిలీ...వన్ ఎంటర్ ప్రీనియర్ పేరుతో పేద జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చి... మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్ది... లక్షాధికారులను చేయడానికి ఏర్పాట్లు చేసిన పథకం నిరుగారిపోతోంది...రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నెల్లూరులో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ బజార్ వెలవెల పోతున్నాయి...గత నెల 11వ తేదీ మైపాడు గేట్ ప్రాంతంలో వర్చువల్‌గా ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు రూ.7.50 కోట్లతో 130 షాపులను ప్రారంభించారు. నెల రోజులు గడిచి పోయిన ఇక్కడ ఆశించిన స్థాయిలో వ్యాపారాలు జరగక పేదలు లబోదిబో అంటున్నారు..ప్రభుత్వం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ షాపులు ఏర్పాటుకు ఎంచుకున్న స్థలం సరిగా లేదనే విమర్శలు వస్తున్నాయి..

- ❍స్మార్ట్ స్ట్రీట్ బజార్ వెలవెల
- ❍ప్రభుత్వ లక్ష్యం ఘనం..పేదలకు దు:ఖం
- ❍వ్యాపారులు లబోదిబో


జనం లేక వెలవెల బోతోన్న స్మార్ట్ స్ట్రీట్ బజార్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగర శివారు ప్రాంతం మైపాడు గేట్ ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ బజార్ ఆశించిన ఫలితం సాధించడం లేదు. మహిళలను పారిశ్రామికవేత్తలు మార్చి, లక్షాధికారులు చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ తరహాలో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌లఏర్పాటు చేసింది. గత నెల 11న సిఎం వీటిని ప్రారంభించారు. 130 మందిని ఎంపిక చేయగా, అందులో టిడిపికి చెందిన వ్యాపారులు, కార్యకర్తలకే కేటాయించారనే విమర్శలున్నాయి. గత ఎన్నికల్లో నెల్లూరు నగరంలో పి.నారాయణ విజయానికి కృషిచేసిన వ్యక్తులను గుర్తించి మరీ ఇచ్చారు. మొత్తం ఈ ప్రాజెక్టు కోసం రూ.7.50 కోట్లు ఖర్చు చేశారు. కంటైనర్‌లో షాపుల నిర్మాణం చేపట్టారు. మైపాడు గేటు వద్ద జాఫర్ సాహెబ్ కాలువ పక్కన ఏర్పాటు చేయడం వల్ల అక్కడ వ్యాపారాలు వ్యక్తం చేశారు. కోర్టులోనూ కేసు నడుస్తుంది. ఒక్కో షాపునకు రూ.4 లక్షలు ఖర్చుచేశారు. ఇందులో మెప్మా కార్పొరేషన్ రూ.2 లక్షలు, లబ్ధిదారులు లక్ష, మంత్రి నారాయణ లక్ష చొప్పున ఖర్చు చేశారు. షాపులు ఏర్పాటు మంచిదే అయినప్పటికీ ఎంపిక పట్ల అందరిలోనూ అసంతృప్తి ఉంది. ఒకే చోట 130 షాపులు ఏర్పాటు చేశారు. అలా కాకుండా నగరంలో సుమారు 120 పార్కులు న్నాయి. ఆ ప్రాంతాల్లో పది, ఇరవై షాపులు ఏర్పాటు చేస్తే వ్యాపారాలు బాగా జరిగేవి. అలా కాకుండా నగరానికి దూరంగా ఒకే చోట, చిన్న చిన్న వ్యాపారాలు చేయడంతో ప్రజలు అక్కడకు వెళ్లడం లేదు. నగరం అభివృద్ధి చెందుతోంది. అనేక ప్రాంతాలు వ్యాపారాలు జరుగుతున్నాయి. వీటిని గుర్తించకుండా ఏదో చేశామని ఉద్దేశంతో పేదలను తీసుకెళ్లి నగరానికి దూరంగా పడేశారు. ముందుగానే కొందరు అక్కడ వ్యాపారాలు బాగా జరగవని చెప్పినా మంత్రి నారాయణ పట్టించుకోకుండా అక్కడ ఏర్పాటు చేశారు. ఆ ఫలితం ఇప్పుడు అక్కడ రుణం తీసుకొని షాపులు ఏర్పాటు చేసు కున్న పేదలకు తెలుస్తోంది. పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన షాపులు నష్టాల్లోనే చూస్తున్నాయి.

ప్రభుత్వం "సండే"మార్కెట్..!

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ బజార్ సండే మార్కెట్‌గా మారిపోయింది. నగరంలో గాంధీబొమ్మ వద్ద సండే మార్కెట్ ఉంది. నగరం నలుమూలల చిన్న చిన్న వ్యాపారాలు వస్తున్నాయి. ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో వ్యాపారాలు విస్తరిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ బజార్‌లో రెడిమేడ్, టీ షాపులు, కొబ్బరి బొండాలు, ఉడగాయలు, సెల్ రిపేర్ షాపులు, చెప్పుల షాపులు, ఫ్యాన్సీ షాపులు, కేఫేలు, పానీపూరి, న్యూడిల్స్, షాపులు ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేసే పేదలు ఎప్పుడో ఒక చోట చిన్నచిన్న పనులు చేసుకునేవారు. గత ఎన్నికల్లో మంత్రి నారాయణ విజయం కోసం కష్టపడి పనిచేశారనే ఉద్దేశంతో వారికి ఆర్థికంగా భరోసా కల్పించడానికి దీనిని ఉపయోగించుకున్నారనే విమర్శలున్నాయి. నగర నియోజకవర్గంలోని ఆయా వార్డుల చెందిన టిడిపి నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించారు. మెప్మాలో ఉండి, పార్టీ విజయానికి కష్టపడి పనిచేసిన వారికి ఎంచుకున్నారు. అందులోనూ అత్యంత ముఖ్యమైన 130 మందికి మాత్రమే తొలి విడతలో అవకాశం వచ్చింది. మంత్రి నారాయణ తన సొంత నగదు ఒక్కొక్కరికి రూ.లక్ష చెల్లించారు. ఈ షాపులతో తమ జీవితాలు మారిపోతాయని అనేక మంది పేదలు ఆశపడ్డారు. ఒక్కోషాపులో ఇద్దరు పనిచేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు షాపులకు ఎవరూ రావడం లేదు. సాయంత్రం కొద్ది మంది మాత్రమే షాపులకు వస్తున్నారు. ఒక్క రోజు కేవలం రూ.500 నుంచి రూ.700 వరకు మాత్రమే వ్యాపారాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఇద్దరు పనిచేస్తున్నా కనీసం కూలీ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఆదివారం మాత్రమే రూ.2 వేలు నుంచి రూ.4 వేల వరకు వ్యాపారాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. నెలకు సరా సరి రోజుకు రూ.వెయ్యి మాత్రమే గిట్టుబాటు అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులోనూ అప్పులు చెల్లిస్తున్నారు. ఎవరైనా వచ్చిన వ్యాపారం ఎలా ఉందని అడిగితే " సార్ చాలా బాగుంది. వ్యాపారాలు బాగా జరుగుతున్నాయి." చెబుతున్నారు. "నారాయణ సార్ మాకు ఈ షాపు ఇచ్చారు బాగా జరగలేదంటే ఆయనకు చెడ్డపేరు వస్తుంది కదా " అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు కొద్దిరోజుల తరువాత వ్యాపారాలు బాగా జరుగుతాయంటూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, అధికారుల అవగాహన లోపం కారణంగా ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ బజార్‌లు" సండేమార్కెట్" గా మారి పోయింది. ఆ ఒక్క రోజు మాత్రమే వ్యాపారం జరుగుతుంది. అది ఆ చుట్టుపక్కల ఉన్న ప్రజలు మాత్రమే వస్తున్నారు. నగరవాసులు వచ్చే షాపులు, వ్యాపారాలు అక్కడ జరగడం లేదు. ప్రభుత్వం వ్యాపారాలు బాగా ప్రాంతాలు కృష్ణ పట్నం రోడ్డు, రాజరాజేశ్వరి దేవాలయం, మాగుంట లేఔట్, నగరంలోని పార్కుల వద్ద ఇలాంటి షాపులు ఏర్పాటుచేస్తే వ్యాపారాలు బాగా జరుగుతాయనే అభిప్రాయం కనిపిస్తోంది. పాలకులు, అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

సండే రోజు సందడిగా ఉన్న బజార్

మున్సిపల్ కార్మికుల సమ్మెకు సంఘీభావం

ప్రజాశక్తి-నెల్లూరు:గత 16 రోజులుగా సమ్మె కాలంలో జీతం చెల్లించాలని,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పోరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరసన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియ జేస్తుందని సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు తాము పాల్గొన్నా మన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల న్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న సిపిఎం నగర నాయకులు కత్తి శ్రీనివాసులు కు మున్సిపల్ కార్మికు ల నాయ కత్వానికి కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పాఆర్టీ, సిఐటియు నాయకులు పాల్గొన్నారు

కబడ్డీ పోటీలకు ఆనంద్ ఎంపిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కబడ్డీ పోటీలలో ఆదాని కష్ణపట్నం విద్యామందిర్ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థా యి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. అదాని విద్యా మందిర్ విద్యార్థివి. ఆనంద్ జాతీయ స్థాయి కబడ్డీ పో టీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 15-17 తేదీలలో గుం టూరు జిల్లాలోని వినుకొండలో ఎస్.జి.ఫ్ స్కూల్ అండ ర్ 19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీలలోఆదాని విద్యా మందిర్ ఇంటర్ మొదటి సంవత్స రం చదువుతున్న విద్యార్థి ఆనంద్ అత్యంత ప్రతిభను ప్రదర్శించాడు. ఈ మేరకు ఆనంద్ జాతీయ స్థాయి కబ డ్డీ పోటీలకు ఇంటర్ ఎంపికయ్యనట్లు పాఠశాల ప్రిన్సిపా ల్ జె. శ్రీనివాసరావు తెలిపారు. ఆదా ని కష్ణపట్నం పోర్ట్ సిఇఒ జగదీష్ పటేల్ బుధవారం మాట్లాడారు.ఆనంద్ ను, పా ల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా జగదీశ్ పటేల్ అభినందించారు.

కాలువ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని 7 వ వార్డు పరిధిలో శివసాయి పబ్లిక్ స్కూల్ నుంచి వాసవి నగర్ కల్వర్టు వరకు 78.5 లక్షలతో కొత్తగా నిర్మించబోతున్న వరదనీటి కాలువ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ కే. అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు సహా పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మున్సిపాలిటీ గణపతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రా హ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, చల్లా నాగేశ్వరరావు, విరవిచంద్ర ఉన్నారు.

అన్నదాత సుఖీభవ నిధులు జమ

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పనిపాట లేదు.. ఓ రోజు తనను, తన కుమారుణ్ని, మరో రోజు సిఎం చంద్రబాబునాయుడుఇని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన తోట పల్లిగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో అన్న దాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాకాణిపై నిప్పులుచెరిగారు. వైసీపీ హయాంలో మూడు వి డతల్లో రూ.13,500 ఇస్తే, కూటమి పాలనలో రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇస్తున్నట్లు చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వంలి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంతో రైతుల ఖాతాల్లోకి రూ.3135 కోట్లు జమ చేసినట్లు సోమిరెడ్డి చెప్పారు.టిడిపి నాయకులు బొమ్మి సురేంద్ర, కొణ తం రఘుబాబు, కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చినబాబి రెడ్డి), సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, మన్నెం జితేంద్ర గౌడ్, శ్రీనివాసులు ఉన్నారు.

తోటపల్లి గూడూరు మండలంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు సమీపంలోని సిటిఆర్ఐ కషి విజ్ఞాన కేంద్రంలో పీఎం కిసాన్ యోజన, రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల ఉపన్యాసాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు, అధికారులతో కలిసి వీక్షించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లో 32 వేల మంది రైతులకు 21.46 కోట్ల రూపాయలు విడుదలయ్యాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. సి టి ఆర్ ఐ సైంటిస్టులు వరప్రసాద్, అనురాధ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కె.వి శేషారెడ్డి, 5 మండలాల అగ్రికల్చర్ అధికారులు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఎంలక్ష్మీనరసింహం ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ ఇంటూరి

రూ. 5 వేలు జమపై చర్చ

అన్నదాత సుఖీభవ పథకం కొందరు రైతుల బ్యాంకు ఖాతాలలో రూ. 5 వేల జమ అయ్యాయి. దీనిపై చర్చ జరిగింది.

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

మర్రిపాడు :మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థిని ప్రణీత(15) మంగళవారం అర్ధరాత్రి పాఠశాల మెట్ల వద్ద ఉన్న గ్రిల్స్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వేకువజా మునే విద్యాలయం సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం అందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు ఆందోళనకు దిగడంతో ఆందోళనకారులను పాఠశాల లోపలికి అనుమతించకుండా పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు..ప్రణీత మృతదేహాన్నిచూసి తల్లిదండ్రులు బోరున విలపించారు. తండ్రి రవికుమార్ ప్రస్తుతం కొండాపురం ఎంఇఒగా విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం రాత్రి కుమార్తెతో మాట్లాడామని పరీక్షలు బాగా రాయమని చెప్పామన్నారు. తన కుమార్తె ఆత్మహత్యపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, నవోదయ పాఠశాల సిబ్బంది పై ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు.తమ కుమార్తె ఉరేసుకునే బలహీనురాలు కాదని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


ఉరివేసుకుని మృతిచెందిన ప్రణీత

సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాఠశాల ను సందర్శించి విద్యార్థిని ఆత్మహత్య కు కారణాలను అడిగి తెలుసు కున్నారు.విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపి భాధ్యు లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు కార్యదర్శి రత్నయ్య, విద్యార్థి సంఘం నాయకులు మహంతరెడ్డి పాల్గొన్నారు.

'ఎల్ఐసి' పరిరక్షణకు ఉద్యమం

ప్రజాశక్తి-నెల్లూరు :దేశ ప్రజల కష్టార్జితంతో నిర్మించబడిన సంస్థ ఎల్ఐసి అని, ఆ సంస్థ రక్షణ కోసం ఎల్ఐసి ఏజెంట్లు ఉద్యమించాలని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రవి కిషోర్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎల్ఐసి ఎఒఐ నెల్లూరు డివిజన్ కమిటి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రవి కిషోర్ మాట్లా డుతూ ఎల్ఐసిని పరిరక్షించు కోవల న్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. యూనియన్ నెల్లూరు డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్. నరసింహారావు, బి.వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శ్రీనివాసులు, కోశాధికారి సి.యం. కొండయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల నరసింహారావు, ఆఫీస్ బేరర్లు జి.ధనుంజయ, కె.వెంకటేశ్వర్లు, ఆర్.హజరత్ రెడ్డి, యస్.శ్రీనివాసులు, యస్ .నరసింహులు,బి.మధుసూదనరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్ననాయకులు

'నారాయణ'లో సిఒపిడి' దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు :నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్లో శ్వాసకోశ వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ సిఓపిడి డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నారాయణ వైద్య విద్యాసంస్థల డీన్ డాక్టరు పి.శ్రీనివాసులరెడ్డి హాజరై మాట్లాడారు. ఇంకా నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. హరీష్ మాట్లాడారు. సిఒపిడితో బాధపడుతుంటే వారిని హాస్పిటల్లో అడ్మిట్ చేసుకుని, వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా పరీక్షలు, చికిత్సలు అందిస్తామన్నారు. ప్యాకేజీ వివరాల కోసం 9550370299 నెంబర్‌కు సంప్రదించాలని ఇంకా డాక్టరు కె. ప్రసన్నపూర్ణ మాట్లాడారు. వైద్యులు డాక్టరు కె. కళ్యాణి, డాక్టరు పి. జ్యోతి, డాక్టరు రాజేష్ రెడ్డి ఉన్నారు.



హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - సైదాపురం : స్థానిక బిసి హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి పి శ్రీనినవాసులు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బిసి హాస్టల్‌ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడున్న హాస్టల్లో చుట్టుపక్కల 31 గ్రామ పంచాయతీల పరిధిలోని విద్యార్థులకు ఉపయోగంగా ఉండేదన్నారు. ప్రస్తుతం 15 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. అయితే తక్కువగా ఉన్నారనే సాకుతో మూసివేసేందుకు సిద్ధమవ ుతున్నట్లు తెలుస్తోం దన్నారు. అటువంటి ఆలోచనను ఉపస ంహరిం చుకోవాల న్నారు.వార్డెన్, వాచ్‌మెన్ స్థానికంగా ఉండటం లేదని చెబుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌ను సందర్శించి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ఆటో యూనియన్ నాయకులు కుంచం రత్నగిరి, సీఐటీయూ నాయకులు ఉన్నారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

నెల్లూరు కార్పొరేషన్ : కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా అన్నమయ్య సర్కిల్ కూడలి సమీపంలోని ఎన్టీఆర్ పార్క్ ప్రాంతంలో మేజర్ డ్రైను కాలువను పరిశీలించారు.డ్రైను కాలువలో మురుగు నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా క్రమం తప్పకుండా కూడికతీతపనులను చేపట్టాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఎన్టీఆర్ పార్కులో పచ్చదనం, చిన్నపిల్లల క్రీడా పరికరాలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, మొక్కల పెంపకం, స్కేటింగ్ గ్రౌండ్, వ్యాయామ పరికరాలు, వాకింగ్ ట్రాక్ ని పరిశీలించారు.

తైక్వాండో పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :ఈనెల 15,16 తేదీల్లో కాకినాడలో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 8వ క్యాడేట్ , 39వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారని తైక్వాండో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ,జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్కే.అబ్దుల్ సలాం తెలిపారు.బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు ఈ నెలలో పంజాబ్ లోని జలంధర్ లో జరగబోవు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులు శిక్షకులుకులు సలావుద్దీన్, ముఖేష్ కుమార్, అఖిల్, సుబ్రహ్మణ్యం, ప్రశాంత్ బాబులకు జిల్లా అధ్యక్షులు ఉన్నం.వీరస్వామి,కార్యదర్శి ఎస్కే అబ్దుల్ సలాం తదితరులు అభినందనలు తెలిపారు.

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు :డిసెంబర్ 13న కందుకూరు కోర్టులో మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ జరగనుందని,సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రెవెన్యూ, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులు ఎక్కువ కేసులు పరిష్కారమయేందుకు చూడాలని ఎం శోభ తెలిపారు. ఈలోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కోటి సంతకాల సేకరణ

ఉలవపాడు : కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయి వేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని చాగల్లు గ్రామ పంచాయతీలో వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, చాగల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ లేళ్లపల్లి లతాచంద్రశేఖర్, లేళ్లపల్లి పిచ్చయ్య, జాజుల వెంకటేశ్వర్లు, మెండా కోటయ్య, కాకు గోపి, మందాడి సురేష్, టి మల్లికార్జున, చిరుతోటి వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

నెల్లూరు :అధికారులు వినియోగదారులకు సంతృప్తికరమైనసేవలందించాలని సూప రింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్ర పిలుపు నిచ్చారు. బుధవారం విద్యుత్తు భవన్‌లోని స్కాడా కార్యాలయంలో టౌన్ డివిజన్ ఈఆర్‌ఓ కో ఆర్డినేషన్ సమావేశం ఎగి జ్క్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్ నిర్వహిం చారు. సూపరి ంటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం ముఖ్య అతిథి గాహాజరై మాట్లాడారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ నెల్లూరు ఎం. శ్రీధర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి. మురళీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉన్నారు.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 240 / 2025

తల్లపనేని తిరుపతినాయుడు - వాది

Vs

కొప్పల్లి లక్ష్మినారాయణ - ప్రతివాది

దావాసమను

టు,
కొప్పల్లి లక్ష్మినారాయణ, తండ్రి **నాగేశ్వర రావు,** హిందూ, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, గుర్రంవారిపాలెం, కందుకూరు పట్టణము, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన **దావా నెం.240/2025** నందు మీయొక్క దావా సమను నిమిత్తం శ్రీయుత కోర్టువారు **తే21-11-2025ది నకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే21-11-2025దిన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారియెదుట మీరు స్వయంగా గానీ లేదా మీయొక్క న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

కందుకూరు **యం.మల్లికార్జునరావు**
తేది: 20-11-2025 బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

Before The Principal Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 481 / 2025

Pakam Kamakshi alias **Eguru Kamakshi** alias **Y. Kamakshi** alias **V. Kamakshi** - Claimant

Vs

1. M.K.Gowthaman (Owner) and 2 others - Respondents

Notice

To,
R1. M.K. Gowthaman,
S/o **M.Kuppuswami,** Owner of the Car bearing No. TN-07-BY-9547, residing at Old No.5, New No.7, Bhatia Palace, Ranjit Road, Kotturpuram, Chennai, Tamil Nadu State.
R3. N. Manju, D/o I.A. Nithyanandham, Driver of the Car bearing No.TN-07-BY-9547, residing at Lakshmipuram Main Road, Velachery, Chennai, Tamil Nadu.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-11-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సి.భాస్కర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 853 / 2024

Canara Bank Formally Known as Syndicate Bank,
Dargamitta Branch, Nellore City.
represented by its **Branch Manager,** - Plaintiff

Vs

1. Cheerakuppam Ravi and another - Defendants

Notice

To,
D1. Cheerakuppam Ravi,
S/o **Govindaiah,** D.No. 24-2-1734, 4th Line, Ravindra Nagar, Near Kondayapalem Gate, SPSR Nellore District-524004.
D2. Pamanji Venkata Ramanaiah,
S/o **Eswaraiah,**
D.No. 28/871, Kisan Nagar, SPSR Nellore District-524002.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే02-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

Before The IV Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 500 / 2024

1. Daggolu Helenamma
2. Navakoti Venu - Claimants

Vs

1. Prasanth P S and 2 others - Respondents

Notice

To,
R3. Mangala Ashok @ Mangala Ahok,
S/o **Srinivasulu,**
resident of Chamanduvari thota, Opp. Ramayya Badi, Mulapet, Nellore.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే10-12-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.ప్రకాశం, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 475 / 2024

B.V.Satish Babu - Plaintiff

Vs

A.Ponnarasi - Defendant

Notice

To,
A.Ponnarasi,
W/o **Baskar,**
No.81, Pumping Station Road, Chintadaripet, Chennai-600002, Tamil Nadu.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే11-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సిహెచ్.సుజన, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Senior Civil Judge : Nellore.
S.O.P.No. 97 / 2025

1. Nidiguntapalem Amarnath Singh,
S/o **Satyanarayana Singh,**
Hindu, aged about 73 years,
2. Nidiguntapalem Sujatha Bai,
W/o **Amarnath Singh,** Hindu, aged about 67 years, L.I.G-1-162, K.P.H.B.Colony, Nellore-524004. Andhra Pradesh. - Petitioners

Vs

The Manager, The Railway Employees' Co-operative Credit Society Limited, Ashok Vihar Complex, Old Zoo Road, (Near Central Railway Station), Chennai-600003. Tamilnadu State. - Respondent

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనర్లుకు కుమారుడైన ఎన్.సునీల్ సింగ్ రైల్వే ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, చెన్నైలో ఉద్యోగం చేస్తూ **తేది:29-02-2024** న చనిపోయి నందున, ఆయనకు రావాల్సిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన మొత్తములను తీసుకొనుటకు గాను పిటిషనర్లును ఆయన వారసులుగా గుర్తించి పిటిషనర్లు పేరిటికి వారసత్వపు సర్టిఫికేట్ మంజూరు చేయమని కోరుతూ పై పిటిషనర్లు పై తెలిపిన కోర్టులో S.O.P.No. 97/2025 ను దాఖలు చేసియున్నందున సదరు పిటిషన్‌పై ఎవ్వరికైననూ ఆక్షేపణలు ఉన్నయెడల **తే25-11-2025దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

Schedule

The Petitioners are legal heirs and entitled to receive death - cum - tirement gratuity, leave salary, EDLI, provident fund (employer and employee contribution) pension under "Employees pension scheme" EPS-1955 and fund of "Staff security deposit" paid by their decease son by name N.Suneel singh of Rs.21,27,333/- which is in the hands of respondent herein.

పి.మధుసూదన రావు, B.A., B.L.,
పిటిషనర్లు తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **84640 57569**

In The Court of the Principal District Judge : Nellore
E.P. No. 84 / 2024
O.S.No. 64 / 2019

Siddareddy Rajeswaramma
W/o **Venku Reddy** - D.Hr / Plaintiff

Vs

Devireddy Surendra Reddy
S/o **Pattabhirami Reddy** - J.Dr / Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే05-12-2025దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE
Item No.2

SPSR Nellore District, Muthukur Sub-Registration, Brahmadevam Village, Muthukur Mandal, Wetland situated at

Sl.No.	Sy.No.	Extent Ac. Cts	Classification
1.	677/C	0-40 cents	Wet
2.	677/B2	0-50 cents	Wet
3.	677/B	0-90 cents	Wet
	Total	1-80 cents	

Boundaries : East : Land of Nellore Venkamma, **South :** Land of Nellore Venkamma, **West :** Land of Devireddy Indiramma, **North:** Land of Srinivasulu Reddy. With all its easementary rights.

DHR Value of Rs.15,00,000/-
Field Assistant Value of Rs.90,00,000/-
Market Value of Rs.13,00,000/-

పి.ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:పట్టణ ప్రజల పుష్కర కాలం నాటి కల నెరవేరిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మలిదేవి కాలువ పక్కన నిర్మించబోతున్న అగ్నిమాపక కేంద్ర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం పట్టణ ప్రజల ఎన్నో సంవత్సరాల నాటి కల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నేటికి నెరవేరిందని పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎక్కడ అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు.నియోజకవర్గంలో దురదృష్టవశాత్తు ఎక్కడైనా ప్రమాదం సంభవిస్తే నెల్లూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోతే వన్నారు. ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం నిర్మించడం వల్ల పరిసర గ్రామాలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.అగ్ని ప్రమాదాలతో పాటుగా వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు లాంటి అత్యవసర సమయాల్లో ఫైర్ సిబ్బంది సేవలు చాలా అవసరమని పేర్కొన్నారు. 2 కోట్ల 50 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో ఉండాలని కాంట్రాక్టర్ ను కోరారు.కార్యక్రమంలో కమిషనర్ డి బాలకృష్ణ, చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఫైర్ స్టేషన్ అధికారి వాకా శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రిన్ ఖాన్, పలువురు కౌన్సిలర్లు, టౌన్, రూరల్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఏ

అన్నదాత సుఖీభవ నిధుల పంపిణీ

ప్రజాశక్తి-కలిగిరి:మండలంలోని వెలగపాడు పంచాయతీలో జరిగిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని రైతులకు చెక్కులను విడుదల చేశారు. రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుం టున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ నిధులు రైతులకు పంట సాగుకు, వ్యవసాయ ఖర్చులకు గొప్ప స్థాయి ఆర్థిక బలం అందిస్తున్నాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు కూటమి కుటుంబ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

ప్రజాశక్తి-కావలి: జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ క్యాంప్ ప్రారంభ మైంది. ఎన్ఎస్ఎస్ యూనిట్ కావలి శివార్లలోని పెంకుల్ ఫ్యాక్టరీ ప్రాంతానికి చెందిన గిరిజన కాలనీ లో ప్రోగ్రాం ఆఫీసర్ పీ.నాగేశ్వరరావు నేతృత్వంలో ప్రారంభమైంది. ఈ క్యాంపు వల్ల అక్కడి గ్రామస్తులకు విద్య పట్ల, ప్రాథమికంగా ఆరోగ్యపు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశం. ఈ కార్యక్రమ ప్రారంభో త్సవాని కి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి ప్రసంగించారు. విద్యార్థులు చదువుకునే దశ నుంచే సామాజిక సేవా తత్పరతను అలవరు చుకోవాలన్నారు. అప్పుడే సమగ్ర మానవుడిగా పరిణితి చెందుతాడని తెలియజేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య వక్తగా కళాశాల రిటైర్డ్ చరిత్ర అధ్యాపకులు డాక్టర్ జె. కృష్ణ ప్రసాద్ బాబు విచ్చేసి, మార్కుల కొలమానంతోనే విద్యార్థులలో ఏ మార్పు రాదని, చదువుతోపాటు సేవా గుణాన్ని కలిగి ఉంటేనే ఆదర్శవంతులుగా ఎదుగుతారని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. ప్రసాద్ రెడ్డి, డాక్టర్ జి. రమణారెడ్డి, గ్రామస్తులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రోగ్రాం అధికారి

దివిసీమ జలప్రళయానికి 48 ఏళ్లు.

ప్రజాశక్తి-కావలి.: ఆంధ్రప్రదేశ్లో వచ్చిన దివిసీమ జల ప్రళయానికి 48 ఏళ్లు అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం' మాలకొండారెడ్డి పేర్కొన్నారు. 1977 నవంబర్ 19న కృష్ణాజిల్లా అవనిగడ్డ నాగాయలంక తదితర ప్రాంతాల్లో పెను ఉప్పెన వచ్చి వేలాదిమంది జల సమాధి అయ్యారని ఆయన ఆవేదన చెందినారు. ప్రజలు, పశువులు ఆస్తి సర్వస్వం కోల్పోయి ఎందరో నిరాశ్రయుల య్యారని పేర్కొన్నారు. అప్పట్లో చీరాల ఎన్ఆర్ అండ్ ఎంపీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి ఎం మాలకొండా రెడ్డి విద్యార్థు లు సహకారంతో ప్రజల నుండి విరాళాలు సేకరించి అప్పటి అధికారులకు అంద జేయడం జరిగినదని తెలిపినారు. ఇప్పటికైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భూకంపాలు వచ్చినప్పుడు దాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు సకాలంలో స్పందించి సహాయ సహకారాలు ప్రజలకు అందించాలని కోరారు. పదో తరగతి చదువుతున్న మాలకొండా రెడ్డి ఆ ఉప్పెన బాధితులకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఆనాటి జ్ఞాపకాలు తెలియ జేస్తూ చనిపోయిన వారికి నివాళులర్పించారు.

మినీ బైపాస్ పనులు వేగవంతం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరును అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనుల వేగం పెంచినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం పట్టణంలో మంత్రి పర్యటించారు. అధునాతన హంగులతో నిర్మించనున్న మినీ బైపాస్ రోడ్ పనులను స్వయంగా పరిశీలించారు.ఆత్మకూరు కు పూర్వ వైభవం కోసం, యువత కలలను సాకారం చేసే దిశగా నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణాన్నీ అధికారులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. మున్సిపల్ డ్రింకింగ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు అభివృద్ధే లక్ష్యంగా పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న స్పోర్ట్స్ స్టేడియం పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఆంజనేయ స్వామి గుడి వద్ద మినీ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను సమీకరించి అభివృద్ధి పనులను పట్టా లెక్కిస్తున్నట్లు తెలిపారు.

పరిశీలిస్తున్న మంత్రి ఆనం

ప్రజా విజ్ఞప్తులు స్వీకరణ

ప్రజా విజ్ఞప్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారాంత ప్రజా అభ్యర్థనల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించారు..కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

.కార్యక్రమంలో ఆర్డిఒ బి. పావని , పంచాయతీరాజ్ ఎస్ఇ వై కోటేశ్వరరావు, ఇఇ బి. సత్యనారాయణ రెడ్డి , డిఇ, సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ , తహశీల్దార్ , పద్మజాకుమారి, సిఐ గంగాధర్ , ఎస్ఐ జిలాని, ప్రజా ప్రతినిధులు టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా, మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ , వైస్ చైర్మన్ సర్దార్ పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, తదితరులున్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-విడవలూరు

మహిళా ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఎంపిడిఒ నగేష్ కుమారి వివరించారు.బుధవారం స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మహిళా దినోత్సవం ప్రాముఖ్యత మహిళలకు సంబంధించినటువంటి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు తమ ఉన్నత భవిష్యత్తు కోసం చదువు చాలా ప్రాము ఖ్యమని వారి భవిష్యత్తులో ఏర్పడే అనేక సమస్య లను ధైర్యంతో ఎదురుకోవాలని ఇందిరాగాంధీ, మదర్ థెరిసా, సునీత విలియమ్స్, కల్పనా చావ్లా, సరోజినీ నాయుడు, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వారి స్ఫూర్తితో మనం కూడా ధైర్య సాహసాలతో జీవించాలని రాజకీయ రంగంలో ఎదగాలని వారికి హితం పలికారు కార్యక్రమంలో విద్యార్థినులు, లైబ్రేరియన్ నిరూప పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

రైతాంగం సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ఆత్మకూరులో జిల్లా స్థాయి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ 2025-26 రెండవ విడత నగదు పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణం లో నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జేసి ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డిఒ పావని, వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, వై ఎస్ ఆర్ కడప జిల్లా, పెండ్లిమర్రి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ.. పిఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాలకు జమ చేశారు. కార్యక్రమాలను ఎల్ఇడి స్క్రీన్ ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు వీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 46.22 లక్షల మంది రైతులకు రూ.3,077 కోట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ చేశారన్నారు. జిల్లా స్థాయిలో 1,95,866 మంది రైతులకు రూ.130.20 కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గంలో 34,223 మంది రైతులకు రూ.22.95 కోట్లు లబ్ధి చేకూరనుందని వివరించారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ, ఎన్నికల హామీ మేరకు రెండో విడత కూడా అన్నదాత సుఖీభవ నిధులను సిఎం జమ చేశారని చెప్పారు. రైతుసంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకు మనమంతా తోడుగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.సోమశిల హై లెవెల్ కెనాల్, ఆత్మకూరులో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఎంపి వేమిరెడ్డితో కలిసి కృషి చేస్తానన్నారు.ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంత రైతుల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను మొదలు పెట్టేందుకు, ఆత్మకూరులో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి కృషి చేస్తాననిచెప్పారు. ఈ రెండు ప్రధాన సమస్యలపై సిఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని,వీటి సాధనకు కృషి చేస్తామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తయితే మర్రిపాడు వరకు సోమశిల జలాలతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని, ఈ కాలువ ద్వారా 90 వేల మంది జనాభాకు తాగునీరు, 65 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామనిచెప్పారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి పథకాలను సిఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కష్టకాలంలో ఒక్కొక్క రైతుకు 7వేలు ఇవ్వడం శుభపరిణామమన్నారు. సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని సిఎం ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. తొలుత అన్నదాత సుఖీభవ... పీఎం కిసాన్ మెగా చెక్కును ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు.


రైతులకు చెక్కు అందజేస్తున్న మంత్రి ఆనం

స్వచ్ఛ గ్రామాలపై ప్రత్యేక దృష్టి

పజాశక్తి-కోవూరు: గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు పాలకవర్గాలతో కలిసి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో థీమ్-5 క్లీన్ అండ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తా మన్నారు. పంచాయతీలో పచ్చదనం, పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాకుండా చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో గ్రీన్ అంబాసిడర్ల ద్వారా తరలించి వాటి ద్వారా తయారు చేసుకోవా లన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంలో మారాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ సర్పంచులు, పాలకవర్గాలు "ప్రత్యేకంగా చొరవ తీసుకుని దీనిపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, రిసోర్స్ పర్సన్లు వెంకటేష్, శివలు పలు సూచనలు చేశారు. సమావేశంలో శిక్షణా తరగతులు నిర్వహించారు.

మాట్లాడుతున్న అధికారి

కొత్తూరు రహదారికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కలిగిరి:మండలంలోని వెలగపాడు పంచాయతీలో సంగం-కలిగిరి రహదారి నుండి కొత్తూరు గ్రామానికి నాబార్డ్ నిధుల సహకారంతో రూ.1 కోటి 75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రహదారి ప్రారంభోత్సవానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని, శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధిలో రహదారుల ప్రాధాన్యతను గుర్తించిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. పాడైపోయిన రహదారుల మరమ్మతులు చేపట్టడమే కాకుండా అవసరమైన చోట కొత్త రహదారుల నిర్మాణానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు. కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఏ

ఘనంగా ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-దగదర్తి:మండల పరిధిలోని చెన్నూరు పంచాయతీ సంబంధించిన కట్టుబడిపాలెం ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీ చల్లకొలుసు వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. బుధవారం కట్టుబడిపాలెం ఉన్నత పాఠశాలలో జరిగింది. 36 సంవత్సరాలు గా ఉపాధ్యాయ వృత్తి లో ఉంటూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానం లో నిలిపారు, అంతేకాకుండా ఉపాధ్యాయ సంఘానికి జిల్లా అధ్యక్షులుగా ఎంతో మంది ఉపాధ్యాయులను మంచి కార్యకర్తలుగా సంఘానాయకులుగా తీర్చి దిద్దిన వ్యక్తి శ్రీ చల్లకొలుసు వెంకటేశ్వర్లు అని కట్టుబడిపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖధికారులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

సరుకులను సక్రమంగా ఇవ్వండి

ప్రజాశక్తి-వింజమూరు: రేషన్ డీలర్లు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులను ఇవ్వాలని మండల టిడిపి కన్వీనర్ గూడ నర్సారెడ్డి డీలర్లకు సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో రేషన్ షాపు డీలర్లతో తెలుగుదేశం పార్టీ నేతలు ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటింటికి వెళ్లి రేషన్ సరుకులు అందడం లేదని డీలర్లను నిలదీశారు. ఇష్టమైతే పని చేయండి లేకపోతే గౌరవంగా తప్పుకోండి తేల్చి చెప్పారు అదేవిధంగా రేషన్ బియ్యం లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి బ్లాక్ మార్కెటుకు తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని డీలర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో సృజన డిప్యూటీ తహశీల్దార్, డీటీ శ్రీనివాసులు, వసంతరావు, మంచాల శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: వాహనాలకు భద్రతా ప్రమాణాలను పాటించని, స్కూళ్ల, కళాశాల యాజమాన్యాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.మున్నా కోరారు. స్థానిక సంతపేట సిపిఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పలు విద్యా సంస్థల వాహనాలను, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా అనేక ప్రయివేటు పాఠశాలల, కళాశాలల ఫిట్నెస్ లేకుండా నడుపుతున్నారన్నారు.పలు ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు నిబంధనలను పాటించడం లేదని ఆరోపించారు. పరిమితిని మించి అధిక సంఖ్యలో విద్యార్థుల గమ్యస్థానాలకు రవాణా చేస్తున్నారన్నారు. డ్రైవర్లకు తగిన లైసెన్స్ ఉండడం లేదని, డ్రైవింగ్ అనుభవం లేదని ఆరోపణలు ఉన్నాయన్నారు. జిల్లాలో, రాష్ట్రంలో ఇటీవల అనేకచోట్ల ప్రయివేటు ట్రావెల్స్, విద్యాసంస్థల వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సర్దార్, మీరా ముద్దీన్, పి.కరిముల్లా, వాసుదేవ రెడ్డి, అహ్మద్, షానవాజ్ పాల్గొన్నారు.

ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.బుధవారం ఆత్మకూరులో నియోజకవర్గ పరిధిలోని 45 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 31.25 లక్షలు విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అంద జేశారు. పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రమాదాల్లో మృతి చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుం బాలకు రూ.5 లక్షల చొప్పున బీమా మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మన్నేటి దంపతులకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఉదయగిరి:టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి దంపతులకు అయ్యప్ప సేవా సమాజం గురుస్వాములు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లా డుతూ అయ్యప్ప సేవా సమాజానికి పంచలోహ విగ్రహాన్ని అందజేసిన మన్నేటి వెంకటరెడ్డి దంప తులకు మా సేవా సమాజం తరపున గురుస్వా ములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపామన్నారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

మాతృమూర్తికి ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి: వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్య క్షులు షేక్. బాష ఆధ్వర్యంలో రత్నమ్మ ఫౌం డేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ఎంవీ ఎన్. ప్రసాద్ రావు మాతృమూర్తి ఎం. సుబ్బ రత్నమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై, సుబ్బరం త్నమ్మ చిత్రపటానికి పూలమాలను సమర్పించి, వారిని స్మరించుకొంటు, ఘనని వాళులు అర్పిం చారు.కార్య క్రమంలో"మీకోసం సేవా సంస్థ" ఆర్. దిలీప్ కుమార్, వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్, డి. మధుసూదన్ రావు, ఘనిబాష, షేక్. రఫీ అహమ్మద్, ఎం. మాల కొండారెడ్డి, తదితరులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు.

పేదలకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి- కావలి: పట్టణం నివాసులు కోట గీత బుధవారం వారి పుట్టినరోజును పురస్కరిం చుకుని సంయుక్త సేవా సంస్థవ్యవస్థాపకఅధ్యక్షుడు సురేంద్ర ద్వారా తుపాన్ నగర్లోని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు దుప్పట్లు వితరణ చేయించిన దాత కోట గీత కు హృదయపూర్వక ధన్య వాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

పగలే వెన్నెలాయే...

ప్రజాశక్తి-జలదంకి: విద్యుత్ వెలుగులు పట్ట పగలు కూడా విరజిమ్ముతున్నాయి. అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల వీధి లైట్లు రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతున్నాయని ప్రజలం టున్నారు. దీంతో పంచాయతీలపై బిల్లుల భారం పడనుంది. విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ప్రభుత్వం ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతుం ది.ఇందుకోసం ప్రభుత్వం ప్రతి పంచాయతీలోనూ ఎల్ఇడి బల్బులను ఏర్పాటు చేసింది. సాధారణ బల్బుల కంటే ఎల్ఇడి బల్బుల వల్ల విద్యుత్ ఆదా అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. గృహాలకు సైతం ఎల్ఇడి బల్బులు వాడుకోవడం వల్ల విద్యుత్ బిల్లుల మోత తగ్గుతుందని చెప్తున్నారు. విద్యుత్ వృథాను అరికట్టాలని మండల సమావేశాల్లో ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ కింది స్థాయిలో పనిచేసే విద్యుత్ అధికారులు పంచాయతీ అధికారులు పంచాయతీ పాలకులు ఈ విషయాలను పట్టించుకోవడం లేదు. ఈ కారణంగా రాత్రి పగలు తేడా లేకుండా పల్లెల్లో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. మండల కేంద్రమైన జలదంకి, చిన్నక్రాక గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు పలుమార్లు విన్నవించిన కన్నెత్తి తెలిపిన పట్టించుకోవడంలేదని ప్రజలు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రజల కోరుతున్నారు.

ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్రజల సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ప్రజల సమస్యల కోసం ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ లో పట్టణ ప్రజలు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పలు సమస్యలపై ఆమెకు వినతి పత్రాలు అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ, గ్రామస్థాయి నాయకులు సచివాలయ సిబ్బం దితో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయా లన్నారు.ఇంటి స్థలాలు కావాలని అధికంగా వినతి పత్రాలు రావడంతో స్పందించిన ఆమె త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు తొలి విడతగా పట్టణ పరిధిలోని 285 మందికి ఈనెల 25 వ తేదీ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక వవ్వేరు కోపరేటివ్ బ్యాంకులో నిర్వహించిన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలలో ఆమె పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి గురప్ప, వవ్వేరు బ్యాంక్ చైర్ పర్సన్ దొడ్ల విజయలక్ష్మి, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, చైర్ పర్సన్ మోర్ల సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్లో ఆర్ఐఒ సందర్శన

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్పి హై స్కూల్ ప్లస్ ను ఆర్ఐఒ వరప్రసాద్ సందర్శించారు.తరగతి గదిలో విద్యా ర్థుల విద్యా బోధన తీరుగురించి ఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.రాబోయే ప్రాక్టికల్స్, థియరీ పరీక్షా కేంద్రాల సందర్శనలో భాగంగా హైస్కూల్ ప్లస్‌ను విజిట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. పాఠశాలలో మంచి స్టాఫ్ ఉన్నారు. అడ్మిషన్ల సంఖ్య కొంచెం తక్కువగా ఉందని తెలిపారు.విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న కారణంగా, ప్రాక్టికల్స్‌ను సోషల్ వెల్ఫేర్ కాలేజీకి మార్చామన్నారు.అంతేకాకుండా పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచే విషయంపై దృష్టి సారించి హైస్కూల్ ప్లస్‌ను మరింత డెవలప్ చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ విద్యా సంస్థలు పేద విద్యార్థులకు వరమని..ప్రభుత్వ రంగంలోనే నైతిక విలువలు, విద్యను పిల్లలకు అందిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ బుజ్జయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PASSPORT LOST

I, **OBULESH NANDAN YEDDULA**, S/o. **Y. NAMMAIAH**, Native of Inimerla Village, Pamur Mandal, Prakasam Dt, AP. I have lost my **Passport bearing No. G4472316**, While shifting my residence to Dargamitta, Nellore I noticed the same on 18/11/2025. If anyone found please inform at the above address.

PASSPORT LOST

MUNGARA VISHNU VARDHAN, S/o. **MUNGARA VENKATESWARLU**, Residing at Turimerla (Vi) , Orupalle @ Turimerla, Sydapuram (M), SPSR Nellore Dt, AP. I have lost my **Passport bearing No. Z6366835**, While I was travelling by auto from my house to Podalakur on 05/10/2025. If anyone found please inform at the above address. Cell: 94938 57152

కోవూరులో దోమల బెడద..

కోవూరు: పట్టణంలోని పలు ప్రాంతాల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు విన్న వించినా ఫలితం శూన్యం. ఇకనైనా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

లింక్ డాక్యుమెంటు పోయినది

నా క్లయింటు అయిన **షేక్.షమీమ్,** భర్త షఫి, ఇందుకూరు పేట గ్రామం మరియు మండలం, ఇందుకూరుపేట తూర్పువీధి, నెల్లూరు జిల్లా. యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు **తేదీ: 14-11-2025** న ఒరిజినల్ రిజిష్టర్ లింక్ **డాక్యుమెంటు నెం.26/1990 ఎస్ఆర్ఓ ఇందుకూరుపేట**కు సంబంధించిన నా క్లయింటు ఇంటి వద్ద నుండి ఇందుకూరుపేట సెంటర్‌కు జెరాక్స్ కొరకు మోటార్‌బైక్‌లో తీసుకొని పోవుచుండగా ఒరిజినల్ రిజిష్టర్ లింక్ **డాక్యుమెంటు నెం.26/1990** మార్గమధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టర్ లింక్ డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

వి.ధనమ్మ, ఎం.ఎ.బి.ఎల్., బి.ఇడి.,
అడ్వకేట్, ఫతేఖాన్‌పేట, సిటీ హైట్స్ అపార్ట్‌మెంటు,
నెల్లూరు. సెల్: **63035020271**

పత్రికా ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాముల నెల్లూరు జిల్లా, సంగం మండలం, కొరిమెర్ల గ్రామ పంచాయితీకి సంబంధించిన **కొరిమెర్ల ఉత్తర చెరువు బహిరంగ వేలంపాట తేది: 21-11-2025** దినమున **మధ్యాహ్నం 3 గంటలకు** గ్రామ సచివాలయ భవనం వద్ద నిర్వహించబడుతుంది. సదరు బహిరంగ వేలంపాట నందు పాల్గొనుటకు **డిపాజిట్ రూ.5,000/-** చెల్లించవలెను. గ్రామ పంచాయితీ **మద్దతు ధర రూ.38,500/-** మాత్రమే.

ఎం.సుధాకర్, పంచాయితీ సెక్రటరీ
కొరిమెర్ల గ్రామ పంచాయితీ, సంగం మండలం
శ్రీ పొట్టి శ్రీరాముల నెల్లూరు జిల్లా.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 88/2025

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Ayappagari Gunasekhar & Others
...Opponents

Notice to Opponent No. 3
Paderla Manoj Kumar, S/o. Dhanunjaya, R/o. D. No. 20/645-C-11, 4th Floor, C2 Block, Anu Residency, Koneti Mitta, Mulapeta, Nellore, SPS Nellore District.
(Opponent No. 3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 28-11-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on **28-11-2025** at **11 -30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 90/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer,
Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Konda Murali Mohan & Others
....Opponents

Notice to Opponents 5,6 & 7
1. Penamala Ramanaiah, S/o. Naraiah, R/o. Flat. No. 32-11/B, Ishwarya Towers, Pulla Reddy Nagar, Kavali, Sri Potti Srirumulu Nellore District.
(Opponent No. 5)
2. Konda Sandhya Rani, W/o. Murali Mohan, R/o. D. No. 1-4-10, Darbala Vari Street, Kandukuri Hospital, Kavali, Sri Potti Srirumulu Nellore District.
(Opponent No. 6)
3. Nanam Sravan Kumar, S/o. Chenga Reddy, R/o. Chillakuru Village, Pellakuru Mandal, Sri Potti Srirumulu Nellore District.
(Opponent No. 7)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 28-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 93/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Vuyyuru Branch, Krishna District.
...Disputant
And
Chirra Vijaya Rami Reddy & Others
...Opponents

Notice to Opponents 2 & 4
1. Dornadula Penchala Goutham Kumar, S/o. Chandra Sekhar Reddy, R/o. D. No. 26-2-45, Retwik Enclave, Opp. Dmv Sky lands apartments, A.K. Nagar, Nellore, Sri Petti Sriramulu Nellore District.
(Opponent No. 2)
2. Pedapati Siva Rama Krishna, S/o. Nageswara Rao, R/o. D. No. 16-135, Bank Street, Sai Srinivasa Complex, Attili Post and Mandal, West Godavari District.
(Opponent No. 4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 28-11-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada